క్లుప్తంగా

నేత్రపర్వంగా శ్రవణ నక్షత్ర మహోత్సవం



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వర్గల్(గజ్వేల్): వర్గల్ విద్యాసరస్వతీ క్షేత్రం లోని వెంకటేశ్వరాలయంలో ఆదివారం శ్రవణ నక్షత్ర మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖర సిద్ధాంతి పర్యవేక్ష ణలో అర్చకులు తెల్లవారుజామున స్వామివా రికి విశేష అభిషేకం నిర్వహించారు. అనం తరం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంక టేశ్వరునికి అలంకార సేవ చేశారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

కొండపాక(గజ్వేల్): ప్రజాసంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి తూం కుంట నర్సారెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని లకుడారం, మాత్‌పల్లి, మం గోల్, తిప్పారం, ముద్దాపూర్, కుకునూరుపల్లి, చిన్నకిష్టాపూర్, మేదినీపూర్ గ్రామాల్లో ఆది వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విరు పాక శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహా చారి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, బాపురెడ్డి, వీరేశం, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

‘ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి’

చేర్యాల(సిద్దిపేట): ఈనెల 25న పట్టణ కేంద్రం లో జరిగే కార్మిక ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్టీయూ జిల్లా కార్యదర్శి ముస్త్యాల గణేష్ పిలుపునిచ్చారు. ఆదివారం కార్మిక భవన్‌లో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కార్మికులకు సంక్షేమ పథకాలను అం దిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. సమావేశంలో బీఆర్టీయూ పట్టణ అధ్యక్షుడు అన్నబోయిన స్వామి, కార్య దర్శి ఎండీ. మజీద్, నాయకులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు



ములుగు(గజ్వేల్): కేసీఆ ర్‌తోనే అభివృద్ధి సాధ్య మని.. ప్రజలు ప్రతిప క్షాల మాయమాటలు నమ్మి మోసపోతే గోస పడుతామని వంటిమా మిడి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కోడూరి భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం వంటిమా మిడిలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్ల కేసీ ఆర్ పాలనలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

యువతి ఆత్మహత్య

సిద్దిపేటఅర్బన్: జీవితంపై విరక్తి చెంది యు వతి ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లిలో ఆదివారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలి పిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కట్కూరి స్రవంతి (24) డిగ్రీ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటోంది. ఐదేళ్లుగా మూర్ఛ వ్యాధితో బాధపడుతోంది. చికిత్స తీసుకుంటున్నా వ్యాధి తగ్గలేదు. వివాహం చేసుకోవాలని తల్లి శ్యామల పలుమార్లు కోరగా నిరాకరించేది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన స్రవంతి ఆదివారం ఉదయం తల్లి కిరాణా షాపుకు వెళ్లి ఇంటికి వచ్చే సరికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

నిరుపేదల జీవితాల్లో వెలుగులు



కొట్యాలలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

ములుగు(గజ్వేల్): సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జ్ రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గణేష్ గుప్త అన్నారు. మండలంలోని కొట్యాల, బండన ర్సంపల్లి గ్రామాల్లో ఆదివారం గజ్వేల్ బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మట్లాడు తూ.. కేసీఆర్ గెలుపు కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనం తరం బండనర్సంపల్లిలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జయమ్మ అర్జు న్‌గౌడ్, ఎంపీపీ లావణ్య అంజన్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువ జన కార్యదర్శి జుబేర్‌పాష, మండల ప్రధాన కార్య దర్శి బాబుగౌడ్, ఉపాధ్యక్షుడు అయిలయ్య యాదవ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రవి, ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అక్షితారెడ్డి, సర్పం చ్‌లు బాలేష్, భూపాల్‌రెడ్డి, నాయకులు కొన్యాల బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, శేఖర్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ఇంటింటి ప్రచారం

కొండపాక(గజ్వేల్): కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాం గ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మి ఆగం కావొద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయ కులు చిట్టి దేవేందర్‌రెడ్డి, అనంతుల ప్రశాంత్, దేవీ రవీందర్, నూనె కుమార్, ర్యాగల్ల దుర్గయ్య, కిరణ్ కుమార్‌చారి, మహిపాల్, అనంతుల నరేందర్, దోమల ఎల్లం, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



కొండపాకలో..

సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టండి



మాట్లాడుతున్న సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి

సిద్దిపేటరూరల్: గ్రామాలను అభివృద్ధి చేస్తూ.. అం దుబాటులో ఉండే మంత్రి హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవిచందర్‌రావు అన్నారు. ఆది వారం మండల పరిధిలోని రావురూకుల, వెంకటా పూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీహరిగౌడ్, సీనియర్ నాయకులు శ్రీని వాస్‌రావు, సర్పంచ్‌లు కవిత రవీందర్, లక్ష్మి, మం డల అధ్యక్షుడు యాదయ్య, వివిధ గ్రామాల సర్పం చ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చాముం డేశ్వరి ఆలయంలో భక్తులు అమ్మవారిని దర్శించు కొని, మొక్కులు సమర్పించుకున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చన నిర్వహించామన్నారు.

నల్లపోచమ్మదేవి ఆలయంలో ..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్ల పోచమ్మదేవి ఆలయంలో ఆదివారం భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చు కున్నారు. ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి ఉదయం పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళి



సిద్దిపేటలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)/బెజ్జంకి/హుస్నాబాద్‌రూ రల్: దివంగత ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితో ముందుకు సాగుదామని సిద్దిపేట కాంగ్రెస్ అభ్య ర్థి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి సంద ర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. హుస్నాబాద్‌లో ఇంది రాగాంధీ జయంతిని నిర్వహించారు. కార్యక్ర మంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్ చిత్తారి పద్మ, భూక్య సరోజన, వల్లంపు రాజు, చిత్తారి రవీందర్, కేడం లింగమూర్తి, బంక చందు తదితరులు పాల్గొన్నారు. బెజ్జంకి కాం గ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రావణ్, లింగాల శ్రీనివాస్, మాంకాలి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

కొడుకులా ఉంటా.. శభాష్ అనిపించుకుంటా



జనగామ: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి



జనగామ: 17వ వార్డులో పల్లాను సత్కరిస్తున్న యువత, పార్టీ శ్రేణులు

- సీఎం తనపై చూపించే ప్రేమతో శరవేగంగా అభివృద్ధి చేస్తా
- మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నమలకుండానే మింగేస్తుంది
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి ‘పల్లా’

జనగామ: కొడుకులా అందరి అభిమానాన్ని చాటు కుని, శభాష్ అని పించుకునే విధంగా ఇక్కడే నివాస ముంటూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ పట్టణంలోని 15, 17, 25, 19, 24, 22 వార్డుల్లో ఆయన ఇంటిం టి ప్రచారం చేశారు. పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురే ష్‌రెడ్డి, బండ యాదగిరిరెడ్డి, బండ పద్మ, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, నిమ్మతి మహేందర్‌రెడ్డి, మసిఉర్ రెహమాన్, గజ్జెల నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఉడుగుల నర్సింహులు, బొట్ల శ్రీనివాస్, బిజ్జాల నవీన్ గుప్తా, ధర్మ సంతోష్‌రెడ్డి, ఉడుగుల కిష్టయ్య, వీరేందర్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, మాజిద్ తదితరుల ఆధ్వ ర్యంలో బోనాలు, కోలాటంతో పల్లాకు ఘన స్వాగ తం పలికారు. ఆయా వార్డుల పరిధిలోని ముఖ్య కూడళ్లలో పల్లా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తనపై చూపించే ప్రేమను పైసలుగా మార్చుకుని ఈ ప్రాం త అభివృద్ధి కోసం సాధ్యమైనంత వరకు ఎక్కువ నిధులను తీసుకు వస్తానని చెప్పారు. కేసీఆర్ దూత గా ఇక్కడికి వచ్చిన తాను.. జనగామను కనీ విని ఎరుగని స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. మాటలు కాదని.. అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే.. చేతల్లో చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో జనగామ రూపురేఖలు మారిపోయాయని, ఇప్పుడు గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల తరహా ముందుకు వెళ్లేలా పక్కా ప్రణా ళికను తయారు చేసుకున్నట్లు వివరించారు.

కాలర్ ఎగరేసేలా చేస్తా..

ఈ ప్రాంత ప్రజలు ఎక్కడికి వెళ్లినా జనగామ అని గౌరవంగా కాలర్ ఎగురవేసుకునే విధంగా పరిపాల న ఉండేలా నడుచుకుంటానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉండి, రోడ్డు, రైల్వే మార్గాలకు అనుసం ధానంగా ఉన్న జనగామలో ఇండస్ట్రియల్‌గా అభి వృద్ధి సాధించి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవ కాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యాచరణతో ముం దుకు వెళ్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, పాల ఉత్ప త్తులు తదితర యూనిట్లు ఇక్కడికి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ వస్తే నమలకుండానే మింగేస్తుంది..

అధికారం కోసం తహతహలాడుతున్న కాంగ్రెస్ వస్తే రాష్ట్ర సంపదను నమలకుండానే మింగేస్తుం దని ఆరోపించారు. పదేళ్ల క్రితం పురుడుపోసుకున్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలో దేశం గర్వించే స్థాయిలో ఎదిగిందన్నారు. ప్రస్తుతం జరు గుతున్న అభివృద్ధి, సంక్షేమాలతో పాటు రైతు బం ధు, ఆసరా పింఛన్ల పెంపు, అర్హులైన ప్రతి ఒక్కరికీ బీమా, సౌభాగ్యలక్ష్మి, గృహలక్ష్మి తదితర పథకాలు అందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పల్లా అభ్యర్థించారు.

మళ్లీ రౌడీ రాజ్యం కావాలా..

తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్ల పాటు ప్రశాంతం గా ఉన్న జనగామలో మళ్లీ రౌడీ రాజ్యం కావాలా అని పల్లా ప్రశ్నించారు. వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు ఎవరి పనులు వారు చేసుకునేలా తన పరిపాలన ఉంటుందన్నారు. కాంగ్రెస్ వస్తే రౌడీ రాజ్యం చూడాల్సి వస్తుందని చెప్పారు. తాను గెలుపొందగానే పట్టణంలోని బతుకమ్మ కుంట, రం గప్ప చెరువు సుందరీకరణ పనులు చేపడతానని తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని 30 వార్డు లకు రోజువారీగా అందిస్తున్న తాగునీటిని మరింత శుద్ధి చేసి ప్రతి ఒక్కరూ తాగేలా చర్యలు తీసుకుం టామని చెప్పారు. అనునిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచు కుంటానని పేర్కొన్నారు. కాగా, కురుమ సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు, 15వ వార్డు అధ్యక్షుడు ఆలేటి రాజు.. రాజేశ్వర్‌రెడ్డికి గొర్రెపిల్ల బహుమా నంగా ఇచ్చి గొంగడితో సత్కరించారు. అంతకు ముందు ఆయా వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాల యాలను ఆయన ప్రారంభించారు.

పల్లా సతీమణి ఇంటింటి ప్రచారం..

బచ్చన్నపేట: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారని, అధికార పార్టీ నాయకుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరిం చి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి నీలిమ కోరారు. మండల కేంద్రంలోని పలు వార్డు ల్లో ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, సర్పం చ్‌లు శివరాత్రికవిత, మూసిని సునీత, ఖలీల్‌బే గమ్, మల్లారెడ్డి, స్వామి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లాను గెలిపించి అసెంబ్లీకి పంపాలి..

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్య ర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెం బ్లీకి పంపాలని ఆ పార్టీ నాయకుడు కొండి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నాయ కులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పల్లాకు ఓటు వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు.



5వ వార్డులో పల్లాకు గొర్రెపిల్ల ఇచ్చి గొంగడితో సత్కరిస్తున్న రాజు



బచ్చన్నపేటలో ప్రచారం చేస్తున్న రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ

ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలి

మద్దూరు(హుస్నాబాద్): బీఆర్ఎస్ ప్రభు త్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని.. మత తత్వ పార్టీలకు రాష్ట్రంలో స్థానం లేదని సీపీ ఎం జనగామ అభ్యర్థి మోకు కనుకారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సలాఖ పూర్, ధర్మారం, మర్మాముల గ్రామాల్లో ఇం టింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాళ్లబండి శశిధర్, సీపీఎం మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, దాసరి కళావతి, గోపి, చొప్పరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం బీజేవైఎం అధ్యక్షుడిగా పులి ప్రవీణ్‌ను నియమించినట్టు బీజేపీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆదివారం తెలిపారు. తనపై నమ్మకంతో తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డికి, మండల అధ్యక్షుడి కృతజ్ఞతలు ప్రవీణ్ తెలిపారు. సమస్యల పై పోరాటం చేస్తామని తెలిపారు.

ప్రజలు మరోసారి ఆశీర్వదించాలి

- నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): తెలంగాణ మరింత అభి వృద్ధి దిశలో ముందుకు వెళ్లాలంటే తప్పనిసరిగా బీఆర్ఎస్ పార్టీనే మరోసారి గెలిపించాలని నారా యణఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అందించామన్నారు. ప్రజలు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని, మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్య క్రమంలో కేంద్ర ఎఫ్‌సీఐ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీని వాస్‌గౌడ్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళి, సీనియర్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, ఎంపీటీసీలు సుభాశ్‌గౌడ్, దత్తు, స్వప్న రాజేశ్, నాయకులు కృష్ణమూర్తి, గంగాధర్‌గౌడ్, భూమేశ్వర్‌గౌడ్, మానిక్‌రెడ్డి, అయూబ్‌ఖాన్ తదిత రులు ఉన్నారు.

బీఆర్ఎస్ వస్తే భూములు పోవడం ఖాయం

- గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

మనోహరాబాద్(తూప్రాన్): బీఆర్ఎస్ వస్తే ఉన్న భూములు పోవడం ఖాయయని, కేంద్ర ప్రభుత్వం పంపిన నిధులతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమ యిందని గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని కూచారం సర్పంచ్ జక్కిడి నరేందర్‌రెడ్డి, కోనాయపల్లి(పీటీ) సర్పంచ్ ప్రభావతి, నాయకులు చంద్రశేఖర్, కోం డాపూర్ సర్పంచ్ చింతల మమతరవిలతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు మురళి, పలు గ్రామాల వార్డు సభ్యులు, నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఈటల వారికి కండువాలు కప్పి పా ర్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. గ్రామాల్లో ప్రజలు బీజేపీ బ్రహ్మరథం పడు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు మల్లేశ్, బీజేపీ మండలా ధ్యక్షుడు నరేందర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్

హుస్నాబాద్‌రూరల్: ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం హుస్నాబాద్ ఎలా ఉందో ప్రస్తుతం అలాగే ఉందని అన్నారు. వా నొస్తే ప్రధాన రోడ్డులోని దుకాణాలకు వరద నీరు వస్తోందని వాపోయారు. అసమర్థ ఎమ్మెల్యే సతీ ష్ కుమార్‌కు హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయాలనే ఆలోచనే లేదని ఆరోపించారు. గజ్వేల్, సిద్దిపే టలో అభివృద్ధి జరిగినట్లు హుస్నాబాద్‌లో ఎందు కు జరగలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉదయం పట్టణంలోని ముదిరాజ్, హమాలీ సం ఘం నాయకులతో మాట్లాడి మద్దతు ఇవ్వాలని కోరారు. పొన్నం ప్రభాకర్‌కు మద్దతుగా తీన్మార్ మల్లన్న ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ నాయకుడు కేడం లింగమూర్తి, కౌన్సిలర్ చిత్తారి పద్మ రవీందర్, నాయకులు వల్లంపు రాజు, మం జులారెడ్డి, బంక చందు తదితరులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి: మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు

ఎల్కతుర్తి: బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాం గ్రెస్‌కు పట్టం కట్టాలని ప్రజలు చూస్తున్నారని పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని దామెర, చింతలపల్లి, శాంతినగర్, ఎల్కతుర్తి మండలంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హుస్నాబాద్‌ను సెంటిమెంట్‌గా భావి స్తాడు గానీ నియోజకవర్గాన్ని అభివృద్ధి మాత్రం చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. తెలంగాణ కోసం పొన్నం ప్రభాకర్ పోరాటం చేశారని కొనియా డారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని విమ ర్శించారు. గౌరవెల్లి భూనిర్వాసితులు పరిహారం కోసం న్యాయ పోరాటం చేస్తే వారిని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ జైలులో పెట్టించారని ఆరోపిం చారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బొమ్మన పల్లి అశోక్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షప తి, మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసే నారెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి రాములు, రాజే శ్వర్‌రావు, రవీందర్‌రెడ్డి, సంతాజీ, శ్రీకాంత్, సుమన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో ప్రచారం చేస్తున్న పొన్నం

బీసీ సీఎం కావాలంటే బీజేపీని గెలిపించండి



జనగామ: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దశమంతరెడ్డి



జనగామ పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న దశమంతరెడ్డి

- ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే సమగ్రాభివృద్ధి
- ఇంటింటి ప్రచారంలో బీజేపీ జనగామ అభ్యర్థి దశమంతరెడ్డి

జనగామ: తెలంగాణలో బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని ఆ పార్టీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. ఆదివారం జనగా మ పట్టణంలోని 18, 19 వార్డుల్లో ఆయన ఇంటిం టా ఎన్నికల ప్రచారం చేశారు. దశమంతరెడ్డికి పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ చెప్పే మాటలు నమ్మి ఓటు వేస్తే మోసపోక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్‌తో భవిష్యత్ లేదని, ఆ పార్టీ చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇక్కడ ఇస్తామంటున్న పథకాలను అక్కడ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మాదిరిగా బీజేపీ చెప్పదని, ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానం నెరవేర్చి తీరుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్(బీజేపీ) ఉంటేనే తెలంగాణ ఊహించని స్థాయిలో అభివృద్ధి ని చూస్తామన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షతో ఏర్ప డిన తెలంగాణను నెరవేర్చేలా బీజేపీ బీసీ బిడ్డను ముఖ్యమంత్రిగా ప్రకటించడం అధినాయకత్వానికి వారిపై ఉన్న ప్రేమ అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే క్వింటా ధాన్యానికి మద్దతు ధర రూ.3,100, పంట పరిహారం, నాణ్యమైన ఉచిత విద్య, రూ.10లక్షల వరకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం, అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల సాకారం, తదితర పథకాలను వందశాతం అమలు చేస్తామని కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రకటించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే, జనగామ సమగ్రా భివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవ కాశాలు కల్పించేలా పాటు పడతామన్నారు. కమ లం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని దశ మంతరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాగా కుమ్మర సంఘం నాయకులు మడికొండ వెంకటేష్, బాల నర్సయ్య, కప్పలగిరి ఎల్లయ్య, దేవేందర్, తదితరు లతో సుమారు 200 మంది బీజేపీలో చేరగా, ఆయన కండువా కప్పి స్వాగతించారు. బేజాడి బీరప్ప, నద్ది సోమిరెడ్డి, రమేష్, పవన్ శర్మ, హరీష్, ఎల్లయ్య, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

కాషాయ జెండాకు పట్టం కట్టండి

బచ్చన్నపేట: సాధారణ ఎన్నికల్లో జనగామ నియో జకవర్గంలో బీజేపీ కాషాయ జెండాకు పట్టం కట్టాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం మండలంలోని పోచన్నపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మన నియోజకవర్గ అభ్య ర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డికి ఓట్లు వేసి గెలించాలని విజ్ఞప్తి చేశారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
యం. నాగరాజు-9010957373
రమేష్ - 9951952990